
ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం । 12 । మే । 2024
పేజీలు: 7

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల గెలుపు తథ్యం

– ఎమ్మెల్యే తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి



5



## ఎంపీ అభ్యర్థిగా క్యామా మల్లేష్‌ను గెలిపించండి

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి
### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,మే 11 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణ కేంద్రం లో శనివారం,భువనగిరి నియోజ కవర్గం,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ లో ముఖ్య అతిధిగా,పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రాన్ని,అధినేత కేసీఆర్ పదేళ్ల పాలనలో పుష్కలంగా సాగు నీరు,కరెంట్ ఇచ్చారని, రైతుబందు సకాలంలో అందించారని,పేదల సంక్షేమానికి అనేక పథకాలతో చేయూతనిచ్చి ఆదర్శంగా నిలిచారని అన్నారు.ప్రజలకు కాంగ్రెస్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని 5నెలలు దాటకముందే రేవంత్ రెడ్డి నిజ స్వరూపం ఏంటో బయటపడిందని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రైతుబంధు బంద్,24 గంటల కరెంట్ బంద్ పింఛన్,బంద్,నీళ్లు బంద్ అయ్యాయని చివరికి కాంగ్రెస్సే బంద్ అయ్యే పరిస్థితి వస్తుందని గుర్తు చేసారు. దేశంలో కాంగ్రెస్ బలహీన పడుతోం దని అదే విధంగా డిసెంబర్ 9,నరుణమాఫీ ..మిగతా 2లో

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ రావాలి

### నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి
### మిత్రపక్షాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.. పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, మే 11, ( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ఆ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. ప్రచారం చివరి రోజు అయిన శనివారం మిర్యాలగూడ పట్టణంలో కూటమి ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మిత్రపక్షాల ఆధ్వర్యంలో 1000 బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక ఫ్లైఓవర్ నుండి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సిపిఎం కార్యకర్తలు శ్రేణులతో ర్యాలీ ప్రారంభించారు. ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున బైకులతో కాంగ్రెస్ శ్రేణులు పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేరుకున్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లు బైకులపై క్యాంప్ గ్రౌండ్ కు చేరుకొని ర్యాలీని ప్రారంభించారు. సాగర్ రోడ్ లో భారీ ర్యాలీ ఈదుల గూడా చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ప్రధాని రాహుల్ గాంధీ సహాయ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల కంటే మరిన్ని హామీలు అమలు చేస్తామని అన్నారు. అర్హులైన ..మిగతా 2లో




## చామలను భారీ మెజారిటీతో గెలిపించండి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



2

## ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన లక్ష్మణాపురం గ్రామస్తులు

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ద్వారానే అభివృద్ధి సాధ్యం
లక్ష్మణాపురం గ్రామ సమస్యలు పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే



2



# చామలను భారీ మెజారిటీతో గెలిపించండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి,మే 11 (ప్రజాజ్యోతి): ఎన్నికల ప్రచారం చివరి రోజైన భువనగిరి పట్టణ కేంద్రంలో పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేండ్లలో బి ఆర్ ఎస్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని కేవలం కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ లక్షల కోట్లు సంపాదించుకున్నారని అన్నారు. బిజెపి టిఆర్ఎస్ రెండు ఒకటేనని మతం ముసుగులో బిజెపి అరాచకాలకు పాల్పడుతూ దళితులను మైనార్టీలను ఊచకోత కోసిందని ఇతర రాష్ట్రాల్లో ప్రజలు భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నారని దీనికి కారణం నరేంద్ర మోడీ అని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో కంపెనీలను ప్రైవేటుపరం చేస్తూ ఆదాయాన్ని అంబానీలకు దోచిపెడుతూ హిందూ ముస్లిం ఆట ఆడుతున్నారని ఇక నరేంద్ర మోడీకి కాలం చెల్లిందని దేశ ప్రధాని రాహుల్ గాంధీ కాబోతున్నారని జ్యోతిష్యం చెప్పారు. అలాగే బోనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు బైక్ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేష్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి తంగేళ్లపల్లి రవికుమార్ పోత్నాక్,ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్,ఎండి మజహర్ ఎండీ అవేస్ చిస్తీ,ఎడమ ప్రవీణ్ పడిగల ప్రదీప్ బానోత్ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మన ఓటు

**హస్తం మన నేస్తం**



రామన్నపేట మే 11 ప్రజా జ్యోతి: రామన్నపేట పట్టణ కేంద్రంలో 8వ వార్డులో ఇంటింటికి తిరిగి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని మన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఓటరు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే లబ్ది పొందగలరు చేయి గుర్తుకే మన ఓటు.ఈ కార్యక్రమంలో ఆముద లక్ష్మణ్ , లవణం ఉష ,లవణం సాయి ,లవణం బాలు, సింగరాజు సుమంత్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ రావాలి

మొదటి పేజీ తరువాయి...

పేదలందరికీ సంక్షేమ పథకాలు,గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతాయని తెలిపారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తనను ఆదరించినట్లే, రఘువీర్ రెడ్డికి తనకంటే ఎక్కువగా లక్ష ఓట్ల మెజారిటీ వచ్చేలా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ఒంటెద్దు పోకడలతో సామాన్యుల బతుకు భారంగా మారిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి వేస్తామంటూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా మోదీ వ్యాఖ్యానిస్తున్నారని, మళ్లీ బిజెపి అధికారంలోకి రాకుండా అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల నాయకులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని



కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. పోలింగ్‌శాతం అధికంగా నమోదయ్యేలా చూసే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి,చిలుకూరి బాలు, రైతు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, పొదిలి శ్రీనివాస్,గంధం రామకృష్ణ,కొమ్ము శ్రీనివాస్, సిపిఎం నాయకులు డబ్బి కార్ మల్లేష్, మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థిగా క్యామా మల్లేష్‌ను గెలిపించండి

మొదటి పేజీ తరువాయి...

ఇస్తానని మాట తప్పాడని అన్నం,పెట్టే రైతన్నకు దేశంలో ఎక్కడ లేనివిధంగా రైతు బందు పథకం అందించిన ఘనత కెసిఆర్ కే దక్కు తుందని, తెలిపారు. అదే విధంగా,రైతు బంధు కోసం కెసిఆర్ ఎన్నికల కమిషన్‌తో మాట్లాడి,రూ.7500కోట్ల రూపాయాలు ఖజానా లో పెట్టారని కానీ రేవంత్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసి నిలిపి వేయించారని ప్రజలు గుర్తు పెట్టుకోవాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఇంచార్జ్ రాజాగోపాల్ రెడ్డి కమిషన్లకు కాంట్రాక్ట్ లకు ఇచ్చి రైతన్నల నోట్ల మన్ను కొట్టారని గుర్తు చేసారు.ఢిల్లీలో ప్రైవేట్ వ్యక్తులకు,లాడ్జీలు ఏర్పాటు చేసే దగ్గర ఉంటాడు ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉంటాడని అన్నారు.భువనగిరి అభ్యర్థిగా క్యామా మల్లేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

అలాగే క్యామా మల్లేష్ మాట్లాడుతూ తనపై పోటీ చేస్తున్న వ్యక్తి చామల కిరణ్ కుమార్ రెడ్డి రాహుల్ గాంధీ సంతకం, ఫోర్జరీ చేసి సస్పెండ్ అయినందుకు, కాంగ్రెస్ పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చిందా..? అని నిలదీశారు.ఆదిబట్ల లో భూకబ్జా కేసు నమోదు అయినా ఘటన అందరం టీవీ లో సోషల్



మీడియాలో చూసామని అన్నారు శాలి గౌరారం లో జడ్పీటీసీ గా నిలబడితే 100ఓట్లు పడని పరిస్థితి చామలది అని ఘాటుగా విమర్శించారు. నేను కూడా 35 సంవత్స రాలుగా రాజకీయాల్లో పనిచేసాను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నా కన్నా సీనియర్ కాదు నేను గొల్ల కురమ వర్గానికి చెందిన వ్యక్తిని.మీ అందరి మధ్యలో పెరిగిన వాడిని.. సామాన్య కార్యకర్త నుంచి ఎదుగుతూ మీ ముందుకు వచ్చాను.జానా రెడ్డిని మూడు సార్లు,మా గొల్ల కురమలే ఓడగొట్టారు.కోమటి రెడ్డి బ్రదర్స్ రెండు సార్లు ఎంపీ అయి ఏమి పనులు చేసారో మీరే ఆలోచించాలి.ఓటరు మహాశా యులారా,రాష్ట్రం లో 17పార్లమెంట్ స్థానాల్లో 6స్థానాలు బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన మహనీయుడు వ్యక్తి.కెసిఆర్ అని అందులో భాగంగానే భువనగిరి ఎంపీ గా నన్ను ప్రకటించడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 80లక్షలు మంది మాదిగలు ఉంటే ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదని గుర్తు చేశారు.అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు.మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిలో లక్ష్మీ నర్సింహస్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించి, దేశంలోనే ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు.ఇక బీజేపీ వాళ్ళకి ఏమి ఏజెండా లేదని మూడో స్థానానికి బీజేపీ పరిమితమని మోడీ ప్రభుత్వం లో 40కోట్ల మంది తిండి బట్టలు లేక చస్తున్నారని అన్నారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి ఈ పార్లమెంట్ ప్రాంత అభివృద్ధి కి పాటు పడతానని మే 13న జరిగే ఎన్నికల్లో రెండవ నెంబర్ కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,పట్టణ అధ్యక్ష కార్యదర్శి లు కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు జనగాం పాండు కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్ మైనారిటీ నాయకులు,ఎండీ ఇస్మాయిల్ ఎండీ ముజీబ్,ఎండీ ఫయాజ్ ఎండీ సాదేఖ్,ఎండీ రహీం ఎండీ ఫజల్,ఎండీ అంజాద్

# ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన లక్ష్మణాపురం గ్రామస్తులు

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ద్వారానే అభివృద్ధి సాధ్యం**

**లక్ష్మణాపురం గ్రామ సమస్యలు పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే**

నాంపల్లి, మే,11(ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం గడువు ముగుస్తున్న చివరి సమయంలో నాంపల్లి మండలం లక్ష్మణాపురం గ్రామస్తులందరూ కలిసి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు తమ గ్రామ సమస్యలు పరిష్కరిస్తారని పూర్తి నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు స్థానికులు వెల్లడించారు. లక్ష్మణాపురం గ్రామ సమస్యలు ఒక్క రాజగోపాల్ రెడ్డితోనే సాధ్యమనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని నమ్మి, లక్ష్మణాపురం గ్రామస్తులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని, గెలిపిస్తామని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డి వెంకటయ్య, అంజయ్య, శీను, సంజీవరెడ్డి, పెద్దిరాజు మల్లేష్,



వెంకటేష్, లింగయ్య, రాజు, శంకర్, బిక్కయనాయక్, మల్లయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, చంటి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల భారీ మెజార్టీతో గెలుపు తథ్యం

**ఎమ్మెల్యే మందుల సామేల్**



తుంగతుర్తి మే 11 ( ప్రజా జ్యోతి): భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని , అందుకు కార్యకర్తలు నాయకులు సైనికుల పనిచేసే కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తే భారీ మెజార్టీతో గెలుపు తథ్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామి అన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని సంగెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్ యు ఐ నాయకుని నుంచి ఎంపీ అభ్యర్థిగా గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు.కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు తెచ్చే పార్టీ ఏదైనా ఉన్నదా అంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఈ మండలం లో కాంగ్రెస్ క్యాడర్ చాలా బలమైనది అని గత అసెంబ్లీ ఎన్నికల్లో మండలం నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీ నాకు ఇచ్చినారో అదేవిధంగా చామాలకు ఎక్కువ మెజారిటీ ఇచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అన్నారు బిజెపి ది అసత్య ప్రచారలే తప్ప పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి అభివృద్ధి చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు. దేశం బాగుపడాలంటే బడుగుబలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ప్రధానిగా ఉండాలన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెస్కు ఓటేయాలని భాజపా, భారాస నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ మరియు సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాద కిషన్ రావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, రెతినేని శ్రీనివాసరావు,మండల ఉపాధ్యక్షులు మారగాని వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఏసమల్ల వెంకన్న, నాయకులు గౌతమ్ రెడ్డి, ఉప్పుల వెంకటరెడ్డి, కలకోట్ల మల్లేష్, సైదులు, లింగయ్య, సావిత్రమ్మ జట్టంగి మహేందర్ తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం





పాలక వీడు, మే 11(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం బొ త్త ల పా లె ం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి అంజిరెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, బొత్తల పాలెం గ్రామ మాజీ సర్పంచ్ భోగాల వీరారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ అందే వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రామినేని వెంకయ్య ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంట్ బి ఆర్ యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి ప్రచార కార్యక్రమంలో కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో రామినేని నరేష్ ,అందే వెంకన్న, అందె కనకయ్య ,వడ్డే వీరయ్య ,తీపి చెట్టి శ్రీను, చందా నారాయణ, అందే లక్ష్మీనారాయణ, సుందరి నరసింహారావు, అందే రవి, ఆర్లపూడి సైదులు ,సన్నిధి వెంకటేశ్వర్లు, గ్రామ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న బి.ఆర్.ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

చింతపల్లి మే 11 (ప్రజాజ్యోతి) పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ప్రచారం జోరందుకుంది. శనివారం గడియగౌరారం గ్రామంలో మాజీ సర్పంచి లక్ష్మీ విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో ఈ ప్రచారం నిర్వహించారు. నల్గొండ బీ.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కి మంచి ఆదరణ లభిస్తోంది.దీంతో మండలం నుండి భారీ మెజారిటీ తేవాలని నాయకులు,కార్యకర్తలు శ్రమిస్తు ప్రచారం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీని ఎండగడుతూ ఇచ్చిన మోసపూరిత హామీలతో గెలిచి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసారని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు.ఈ నెల13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ సర్పంచి లక్ష్మీ విద్యాసాగర్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వరికుప్పల వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ జక్కుల వెంకటయ్య,ఉజ్జిని హరీష్ రావు,వరికుప్పల పాపయ్య, గండికోట ఇద్దయ్య, ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు..



# భయాందోళనలో ప్రజలు

**కోతుల దాడికి ఎందరో గ్రామస్తులకు తీవ్ర గాయాలు**
**ప్రాణాలు అరిచేతులు పెట్టుకుని జీవనం సాగిస్తున్న గ్రామస్తులు**
**కోతులను నివారించడంలో ప్రభుత్వ అధికారుల జాప్యం**
**బిక్కుబిక్కుమంటూ దిక్కుతోచని స్థితిలో జనం**
**ఎన్ని మార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని ప్రభుత్వాధికారులు**



రామన్నపేట మే11( ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో కోతుల హల్ చల్ గ్రామంలోని ప్రజలు పనుల నిమిత్తం తమ ఇంటి వద్ద నుండి వ్యవసాయ బావుల వద్దకు సద్ది తీసుకొని వెళ్లడానికి కూడా జంకుతున్నారు. జీవన పోరాటంలో భాగంగా నిత్యవసర వస్తువులు అవసరం ఉండి కిరాణా షాపుకు వెళ్లిన కోతులు వెంబడించి ప్రజలపై దూకి గాయాలపాలు చేస్తున్నాయి. ఎక్కడ చూసినా కోతుల బెడద కోతుల భయముతో బయటికి వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. గృహ ఆవాసాలపై ఉన్నటువంటి పెంకుటిల్లులను ధ్వంసం చేస్తున్నాయి. చిన్నపిల్లలు వేసవి కావడంతో పాఠశాలల సెలవులు ఉన్నందున ఆరుబయట ఆదమర్చి ఆటలాడినచో వారిపై కూడా దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేస్తున్నాయి. ఒకవైపు కోతుల బెడద. మరోవైపు వీధి కుక్కల బెడద. ఎటు చూసినా ప్రాణభయమే వృద్ధుల నుండి చిన్న పిల్లల వరకు ప్రాణాలు అరచేతులు పెట్టుకొని జీవనం గడుపుతున్నారుఈ విషయంపై పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పిన ఈ విషయంపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు గ్రామానికి చెందిన గంట్ల వజ్రమ్మ, వనం నరసమ్మ, మేడి సౌజన్య, తదితర మహిళలపై కోతులు దాడి చేస్తే తీవ్ర గాయాల పాలయ్యారు. అయ్యా ప్రభుత్వాధికారులారా గ్రామ పెద్దమనుషులారా ఇప్పటికైనా కొద్దిగా బాధ్యత తీసుకుని ప్రభుత్వపరంగా కోతుల నివారణ వీధి కుక్కల నివారణ చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడుకోవాలని పలువురు వేడుకుంటున్నారు.





## దోస్త్ ఆన్లైన్ ద్వారా డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

**ఉద్యోగ సాధనలో డిగ్రీ విద్యార్థులదే పై చేయి**

కోదాడ టౌన్, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి): దోస్త్ ఆన్లైన్ ద్వారా డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు త్రివేణి డిగ్రీ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి పేర్కొన్నారు శనివారం కళాశాల బ్రోచర్ విడుదల సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సైన్స్, కామర్స్ మరియు ఆర్ట్స్, కోర్సులలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులే ఎక్కువ శాతం ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో ఆదర్శంగా నిలుస్తున్న తుర్కపల్లి యువకులు



తుర్కపల్లి మండలం, మే 11 (ప్రజాజ్యోతి): రక్తదానంలో తుర్కపల్లి మండలానికి చెందిన యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం సూర్యాపేట జిల్లాకు చెందిన ఐదు సంవత్సరాల బాలుడికి బంజారాహిల్స్ లోని రెయిన్బో ఆస్పత్రిలో బైపాస్ ఆపరేషన్ ఉండడంతో ఆ బాలునికి బి ప్లస్ రక్తం అవసరం ఉందని తెలిసి తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన డొంకెని రాజు గౌడ్ ,ఎలుగల భాను ప్రసాద్, బత్తిని అనిల్ అక్కడికి వెళ్లి రక్తదానాన్ని చేశారు. ఈ విధంగా రక్త దానాలు చేయడం పట్ల మండల కేంద్రానికి చెందిన యువకులను పలువురు ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేయడం అర్హనీయమని పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



యాదాద్రి (వలిగొండ) మే 11 (ప్రజాజ్యోతి న్యూస్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలలో పెండింగ్లో ఉన్న డి ఏ మంజూరు చేయాలని, టెట్ కు సంబంధం లేకుండా ప్రమోషన్ లు, బదిలీలు చేయాలని, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిఎం రేవంత్ రెడ్డి తో చర్చించి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తానని సన్నారు.

# మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో జాన్ పహాడ్ గ్రామంలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో పూర్తి స్థాయిలో ప్రచారం**





పాలక వీడు, మే 11(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో నేడు రాష్ట్ర మంత్రివర్యులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామ కార్యకర్తలతొ కలిసి ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఇట్టి ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6 గ్యారంటీల అమలు, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని మన పాలకీడు మండలంలో అత్యధిక మెజార్టీ చూపించాలని, ఇందిరమ్మ కమిటీల ద్వారా పేదలకు ఇండ్లు,రేషన్ కార్డులు, పెన్షన్ ఇప్పిస్తామని అన్నారు. జాన్ పహాడ్ గ్రామంలోని ప్రజలు,మండల, గ్రామ సమస్యలు ఉంటే నా దగ్గరికి తీసుకురండి నేను పరిష్కారం చేయిస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ఈ ప్రాంతంలో ఎంపీ అయితే ఎన్నడూ చూడని అభివృద్ధి చేస్తారనీ తెలిపారు అత్యధిక మెజారిటీతో ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఓటు వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు,బీసీ సెల్ నాగయ్య,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఐటీ సెల్ అధ్యక్షుడు శేషు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, మైనార్టీ నాయకులు షరీఫ్, బాలసైదా,ఎస్.కె సైదులు, అల్లావుద్దీన్, నాగుల్ మీరా, గ్రామ పార్టీ మహిళా అధ్యక్షు రాళ్ళ ఉమారాణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద బిజెపి నుండి దేశాన్ని విముక్తి చేద్దాం

**నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరి రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మీసాల వీరబాబు**

హుజూర్ నగర్ మే 11 (ప్రజా జ్యోతి): మతోన్మాద బిజెపి నుండి దేశాన్ని విముక్తి కలిగించడం కొరకు ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరి రఘువీర్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మీసాల వీరబాబు కోరారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ రూపొందించిన బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తక ఆవిష్కరణలో భాగంగా 11వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కాస్తాల శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మీసాల వీరబాబు మాట్లాడుతూ బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే నినాదంతో ప్రజలందరూ కలిసి ఓటుతో బిజెపిని ఓడిద్దాం, మతరాజ్యం వద్దు ప్రజాస్వామ్యం హద్దు అనే విధంగా ఉండాలని కాబట్టి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దళితులు, గిరిజనులు ,బలహీన వర్గాలను దగా చేసినది కాబట్టి బిజెపిని ఓడించాలి. యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఈ పది సంవత్సరాల పాలనలో 20 కోట్ల ఉద్యోగాలు ఎటుపోయాయి అని సందర్భంగా మాట్లాడారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్లు చైతన్య పరుస్తూ మే 13 జరిగే నాలుగో విడత 17వ లోక్ సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వీరబాబు, కస్తాల సైదులు, రెడ పంగు రాము, మేళ్లచెరువు సురేష్ , కందుకూరి రాము, చిన్న లక్ష్మయ్య, రాజేష్, సోమ పొంగు వీరబాబు ,శోభన్ బాబు శరత్,మీసాల నరసింహారావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ కౌన్సిలర్ కామి శెట్టి రవి

హుజూర్ నగర్ మే 11(ప్రజా జ్యోతి): పట్టణానికి చెందిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి రవికుమార్ శనివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సమక్షంలో వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కామ శెట్టి రవి కి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలిచి కేంద్రంలో అధికారం లోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్ జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి



నేరేడుచర్ల మే 11(ప్రజా జ్యోతి) నేరేడుచర్ల మండలం లో సోమవారం గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి కారు గుర్తుని ఓటేసి అత్యధిక మెజారిటీతో పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలిపించాలని బిఆర్ స్ గెలవడం వల్ల అనేక సంక్షేమాలు పథకాలు రైతులకు వర్తిస్తాయని స్వామినాథన్ కమిషన్ మేరకు వరి మద్దతు ధర 3500 పోరాటం చేస్తామని పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు బి ఆర్ఎస్ నాయకులు కారు గుర్తుని గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు

# బస్తాలు మోస్తూ... ప్రచారం చేస్తూ..!




హాలియా,మే 11 (ప్రజా జ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో శనివారం నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్ ఓటు అభ్యర్థించడానికి వెళ్లి బియ్యం బస్తాలు మోస్తూ ఓటర్లతో మమేకమై వారితో ముచ్చటిస్తూ సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి.. అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. అలాగే నాలుగో వార్డులో గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్,పొదిల కృష్ణ,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,షేక్ అన్వరుద్దీన్,నెర్మేట కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

**15వ వార్డు కౌన్సిలర్ షఫీ సైతం...**

కోదాడ టౌన్ మే 11 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు గంధం పాండు, 15వ వార్డు కౌన్సిలర్ షఫీ లు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా పార్టీలో వచ్చినవారు పాతవారితో కలిసి పనిచేయాలని పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి సమస్యలు స్థానం కల్పిస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారు గంధం రంగయ్య, సోమపంగు వెంకటయ్య, కందుకూరి శ్రీను, మాతంగి శ్రీను, పాలడుగు గోపి, బాలు, వినయ్ కార్తిక్ ఉన్నారు. కుర్రి సీతారాములు అల్లుడు గంధం పాండు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వార్డులో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానున్నట్లు తెలిపారు. ముందుగా బీఎస్పీ పార్టీ కి చెందిన ఎర్రసాని కృష్ణ యాదవ్, పట్టణ అధ్యక్షులు బాబా, కాంపాటి సోమయ్య, షేక్ ఆశాబి, పవన్ శ్రీకాంత్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేనీ కటరత్నం బాబు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, ఎండి మహబూబ్ జానీ, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్, రాంబాబు, బాగ్దాద్, పిల్లుట్ల శ్రీనివాస్,





# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల గెలుపు తథ్యం

**ఎమ్మెల్యే తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, మే 11 ( ప్రజాజ్యోతి): భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని , అందుకు కార్యకర్తలు నాయకులు సైనికులుగా పనిచేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి అన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జలాల్ పూర్ మెహర్ నగర్ భీమనపల్లి కనుముక్కుల జూబ్లాక్ పల్లి ధోతిగూడెం అంతమ్మగూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కుంభం శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు తెచ్చే పార్టీ ఏదైనా ఉన్నదా అంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఈ మండలంలో కాంగ్రెస్ క్యాడర్ చాలా బలమైనది అని





గత అసెంబ్లీ ఎన్నికల్లో మండలం నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీ నాన్నకు ఇచ్చినారో అదేవిధంగా చామాలకు ఎక్కువ మెజారిటీ ఇచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, మండలం పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,రాజీవ్ గాంధీ సంఘటన జిల్లా అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, గోరంటీ శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు అనిరెడ్డి జగన్ రెడ్డి మర్రి రాజిరెడ్డి బాలెం మల్లేష్ యాదవ్ ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆరెస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

**బిఆరెస్ జిల్లా నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి): భువనగిరి నియోజకవర్గ బిఆరెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆరెస్ జిల్లా నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రైతులకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొంటలేదని, కొన్న ధాన్యం కూడా సకాలంలో రవాణా చేయడంలేదని మండిపడ్డారు.విద్యుత్ కొరతతో ఇన్వెర్టర్లు, జనరేటర్ల స్థానం వచ్చే పరిస్థితి ఏర్పడింది అన్నారు. కావున ప్రజలు అర్థం చేసుకొని బిఆరెస్ పార్టీకి ఓటేసి ఆశీర్వదించాలని కోరారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**సురుగు మల్లేష్ గౌడ్**

**ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి**



చౌటుప్పల్, మే 11( ప్రజాజ్యోతి) భువనగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని దేవలమ్మ నాగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురుగు మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటు పడే పార్టీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పిన 6 గ్యారంటీలలో మహిళలకు ఫ్రీ బస్, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఫ్రీ, రూ.500 లకే వంట గ్యాస్ అందిస్తుమ్మన్నారు. ఆరోగ్య శ్రీ రూ. 5 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపు రూ. 2లక్ష రుణ మాఫీ కూడా చేయబోతున్నట్టు ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోని చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టిన లారీ

**ప్రమాదంలో భర్త మృతి మృతి భార్యకు గాయాలు**



కోదాడ టౌన్ మే 11 ( ప్రజా జ్యోతి):లారీ ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో 65 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం రంగయ్య గూడెంకు చెందిన ఎర్రపు వీరబాబు (45) సంవత్సరాలు.. వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. వీరబాబు తన భార్య రజనీని తీసుకుని మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలోనీ బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ద్వారకుంట గ్రామ శివారులో కోళ్ల ఫారం వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిపై వెనక నుండి అతివేగంగా లారీ ఢీకొట్టడంతో వీరబాబు తీవ్ర గాయాలయ్యాయి, భార్య స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో వీరబాబు ను ప్రధమ చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు భార్య రజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. మృతుడు కుమారుడు సాయి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన సంఘటన మరువక ముందే కుటుంబ పెద్దను కోల్పోవడంతో రంగయ్య గూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న బంధువులు రోదనలు మిన్నంటాయి.

## ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరుగుతున్నాయి

**విచారణ జరపాలనీ అఖిల పక్షాల రాస్తారోకో**



సంస్థాన్ నారాయణపురం, మే 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరుగు తున్నాయని ఆరోపిస్తూ అఖిలపక్షాలు రాస్తారోకో నిర్వహించాయి. శనివారం మండల కేంద్రంలో పలు పార్టీలకు చెందిన నాయకులు ఈ రాస్తారోకోలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న ధాన్యం విషయంలో అధిక తూకం వేసి కమిషల పేరుతో చైర్మన్ లక్షల రూపాయలను ఆర్జిస్తున్నారని, రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి లారీ ధాన్యంలో అదనంగా తూకం ద్వారా వచ్చిన డబ్బులను కాజేస్తున్నారని ఆరోపించారు. గత నాలుగేళ్లుగా ఇలాగే కొనసాగుతుందన్నారు. సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు సింగిల్ విండో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ విషయాలపై గతంలో కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో తన మీద చర్యలు తీసుకోకుండా ఉండడానికి చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరాడని విమర్శించారు. అధికార పార్టీలో చేరినా అక్రమాలపై వదలకుండా ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి, నర్రి నరసింహ, చిలువేరు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, జెక్కిడి యాదిరెడ్డి, వడ్డేపల్లి రాములు, సూరపల్లి శివాజీ, రాసాల వెంకటేశం, బండమీది కిరణ్, నీళ్ల లింగస్వామి, సోమన బోయిన చంద్రశేఖర్, ఉప్పల ఆంజనేయులు, బాకారం నాగరాజు, ఉప్పల శ్రీను, రాచకొండ గిరి, చిలువేరు బుగ్గ రాములు, సికీల మెట్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా తాను పార్టీ మారినందుకే ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేస్తున్నార నీ సింగిల్ విండో చైర్మన్ అన్నారు.

## భువనగిరి ఎంపీగా ఛామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

యాదాద్రి(వలిగొండ)మే11(ప్రజాజ్యోతి న్యూస్):ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఆశీర్వదించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో రోడ్డు షో నిర్వహించి, ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతో కృషిచేస్తుందని, పేదలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేశారని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేస్తుందని అన్నారు. భువనగిరి ఎంపీగా ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఆదరించి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పాశం సతి రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పల్లెర్ల రాజు,బోళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, ఎమ్మె లింగ స్వామీ, పల్లెర్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు,



## బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గెలుపు ఖాయం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యెన్నం శివకుమార్**

భూదాన్ పోచంపల్లి, మే 11 (ప్రజాజ్యోతి): భువనగిరి నియోజకవర్గ బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గెలుపు ఖాయం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యెన్నం శివకుమార్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు షాప్ టు షాప్ తిరిగి కమలం పువ్వుకు ఓటేసి బిజెపిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో నరేంద్రమోదీహకేంద్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌హాగెలిపించి నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్, మండల అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ రాష్ట్ర నాయకులు సురికంటి రంగారెడ్డి,సీనియర్ నాయకులు మేకల చొక్కా రెడ్డి,గంజి బసవలింగం, నోముల గణేష్,మాజీ పట్టణ అధ్యక్షులు దోర్నాల సత్యం, సీనియర్ నాయకులు చెరుకు వెంకటేశం,తండ రమేష్, సైదుగాని స్వామి, గోలనుకొండ ప్రభాకర్, ముతాపురం రవి,బండిరాల సుశీల, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన బీజేపీ, కాంగ్రెస్



## బీఎస్పీ భువనగిరి ఎంపీ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం

యాదాద్రి(వలిగొండ)మే11(ప్రజాజ్యోతి న్యూస్):భువనగిరి పార్లమెంట్ బీఎస్పీ పార్టీ అభ్యర్థి ఐతరాజు అబ్బేందర్ ను గెలిపించాలని బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు సుంకిశాల నర్సింగ్, మండల పార్టీ అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికలలో భాగంగా బీఎస్పీ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ బీఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థి ఐతరాజు అబ్బేందర్ ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి నవీన్, కవిత, సంతోష్, మణికంత, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి జహాంగీర్‌ను గెలిపించండి

**సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**

రామన్నపేట మే 11 ప్రజా జ్యోతి: ప్రజల మనిషి జహాంగీర్ ను గెలిపించాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వైస్ యంపిపి నాగటి ఉపేందర్ ప్రజలను కోరారు. బోగారం,నిధానపల్లి గ్రామాల్లో ఉపాది కూలీల వద్ద సిపియం అభ్యర్థి యండి జహాంగీర్ గెలుపు కోరకు ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు సారధ్యం వహించి ప్రజల



పక్షాన పార్లమెంటులో పోరాడేందుకు పోటీపడుతున్న జహంగీర్ ను ఉపాధి హామి కూలీలు ఓట్లు వేసి ఆశీర్వదించాలన్నారు. పాలకులు అవలంభించే ప్రజా వ్యతిరేక పార్టీలకు ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పాలన్నారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రలోభాలకు గురికాకుండా నిస్వార్ధపరుడికి నిజాయితీగా ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు కూనూరు మల్లేష్,తెల్సూరి మల్లేష్,అప్పం సురేందర్,కూనూరు దాసు,తేల్సూరి మహేష్,కడారి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ గుట్టల్లోని తండాలలో విస్తృత ప్రచారం

సంస్థాన్ నారాయణపురం, మే 11, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ శనివారం రాచకొండ గుట్టలోని గిరిజన తండాలలో కాంగ్రెస్ గిరిజన నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పరిధిలో ని రాచకొండ గుట్టల్లో గల పటేల్ చెరువు తండా, ముచ్చర్లకుంట తండాలలో కాంగ్రెస్ నాయకులు మేఘావతు లక్ష్మణ్ నాయక్, మెగావత్ జి వి లాల్ నాయక్ నాయకత్వంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు.



**భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి.**
**మరో ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుంది.**
**సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి**

చౌటుప్పల్, మే 11( ప్రజా జ్యోతి )ఎన్నికలో ఇచ్చిన హామీలను మరచిపోయి అధికారం కోసం పాకులాడుతూ కాంగ్రెస్, బీజేపీ, పార్టీలు ప్రజల నమ్మకాన్ని కోల్పోయాయని దేవలమ్మ నాగారం బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపును కాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడపకు ప్రచారం చేపట్టారు.

ఈ సందర్బంగా సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో అభివృద్ధికి బాటలు వేసిన బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని అభ్యర్థించారు.ఆరు గ్యారెంటీల పేరుతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయిందన్నారు.దేవుడు, మతం పేరుతో ఓట్లు అడిగే బీజేపీకి గుణపాఠం నేర్పాలన్నారు.

తాజా మాజీ సర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి





మాట్లాడుతూ...అబద్దాలతో అధికారంలోకి కాంగ్రెస్ మతం పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఐదారు నెలల తర్వాత ఉండదని జోష్యం చెప్పారు. ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు

బిఆరెస్ మండల సంయుక్త కార్యదర్శి తొర్పునూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ...ఆసమర్థ కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు, తాగునీటి ఇక్కట్లు తలెత్తాయని ధ్వజమెత్తారు. రైతుబంధును ప్రశ్నార్థకంగా మార్చి, రుణమాఫీని వాయిదాలు, దేవుళ్లపై ఒట్లుగా మార్చారని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమం లో సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి,బిఆరెస్ సంయుక్త కార్యదర్శి తోర్పునూరి బాలరాజు గౌడ్,దోనూరి జంగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు పాక రాము, మాల్కాపురం లింగస్వామి,కొండ విజయ్,జెనిగాల శ్రీనివాస్, బొమ్మ కిష్టయ్య, జెనిగాల నరసింహ, ఏచురి నరసింహ, బొమ్మ రాములు,సుక్క యాదగిరి, ఏచురి అనిల్,గుడేటి నరసింహ,దేశట్ల లింగస్వామి, కమల్, సైదులు, జహంగీర్, షానూరు, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరిలో క్యామ మల్లేష్ గెలుపు ఖాయం

నాంపల్లి, మే,11(ప్రజా జ్యోతి):భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయం అని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాషిపాక రామన్న అన్నారు.శనివారం నాంపల్లి మండలంలోని సుంకిశాల గ్రామంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి క్యామ మల్లేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లల పెళ్ళికి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి ఇస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని తెలిపారు. రాష్ట్రములో నీటి సమస్య, మరియు కరెంట్ సమస్యలు మొదలుపెట్టారనీ అన్నారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని మాట తప్పారని. ఇలాంటి కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ఏ శ్రీరామ రక్ష అని. కెసిఆర్ పాలనలోనే ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాద లచ్చయ్య, అందుగుల వెంకటయ్య, భీమనపల్లి జంగయ్య, కొత్తగొల్ల శ్రీరాములు, ఎరుకల ఆంజనేయులు, నేతల కిరణ్, కడారి ఈదయ్య, బాసిపాక ఎల్లయ్య, మేకల రామకృష్ణ, నేతాల్ల వెంకటయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

మునగాల మే 11 (ప్రజా జ్యోతి): మునగాల మండలం నారాయణ గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ యువ నాయకుడు గడ్డం లక్ష్మీనారాయణ




ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు గడ్డం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల చెంతకు చేసేందుకు విఫలమైందని దానికి ప్రతీకారంగా ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి ,ఎంపీటీసీ గురజా - రోశయ్య , గ్రామ పార్టీ పెద్దలు సోమిరెడ్డి వీరారెడ్డి, గడ్డం లింగయ్య, లచ్చిరెడ్డి, అంజిరెడ్డి, సైదులు, వెంకన్న, గోపాల్ రెడ్డి ,చెన్నారెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మలుపు

**లక్ష్మాపురం మాజీ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్**

నాగారం మే 11 ప్రజా జ్యోతి: బిఆర్ఎస్ గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు అని భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపే లక్ష్యంగా లక్ష్మాపురం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్ నాయకత్వంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్రాన్ని సిద్ధించిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మాణం చేసి బీడు భూములకు సాగునీరు అందించిన కెసిఆర్ కు తెలంగాణ ప్రజలు రుణపడి ఉండాలని తెలిపారు. దళితులకు దళిత బంధు, సబ్బండ కులాలకు కులాలవారీగా కులాల బందు పథకాలు పెట్టి వెనుకబడిన కులాలను ఆదుకొని వాళ్ల కన్నీళ్లు తుడిచిన వాళ్ళ పెద్ద కొడుకుగా కేసీఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని కొనియాడారు. గ్రామాల ప్రజలు మంచినీటి కొరకు అల్లాడిపోతుంటే మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటింటికి మంచి నీటి నల్లని తెచ్చి మంచినీరు అందించిన పేరు కీర్తి కెసిఆర్ కే దక్కిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న కేసీఆర్ నీ మనం ఒక్కసారి కాదన్నందుకు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధిలో ఎంత వెనుకబడిపోయిందో ఇప్పుడు మనం కల్లారా చూస్తున్నామని అన్నారు. సాగునీరు లేక రైతన్నలు పంటలు కన్నీటి పర్వం అయ్యారని, రైతుకు అప్పుల బాదతో అల్లాడుతున్నారని అన్నారు. కావున మళ్లీ తెలంగాణ రాష్ట్రం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే మళ్లీ కెసిఆర్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని కొనియాడారు. కావున రాష్ట్రాన్ని అభివృద్ధి నిరోధకల నుండి కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గండెల శ్రీనివాస్, చిప్పలపల్లి మధు, మల్లెపాక సైదులు, కుంటపల్లి సురేష్, గండేల నరేష్, కుంటపెల్లి హరికృష్ణ, మల్లెపాక అడవయ్య, శాగంటి నవీన్, చిప్పలపల్లి సత్యనారాయణ, మల్లెపాక ముత్తమ్మ, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

పెన్ పహాడ్ ప్రతినిధి మే 11(ప్రజా జ్యోతి): చీదెళ్ళ గ్రామం బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీలకు రాజీనామా చేసి పొట్లపాడు మాజీ బీ.ఆర్.ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సూదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , పొట్లపాడు మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి , చీదెళ్ళ ఉప్ప సర్పంచ్ గోపి , కేసారం యువ నాయకులు సతీష్ బృందం తదితరులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో 500 మంది కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పనిచేసే ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో సముచితమైన స్థానం లభిస్తుంది అని అన్నారు.

దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికలు మే 13 న జరగనున్నాయి నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక%శీ% మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

రాష్ట్రంలో 14 నుండి 15 లోకసభ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని తక్కువ సమయంలోనే అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షల బీమా, సబ్సిడీ మీద గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేశామని గుర్తు చేశారు. ఇప్పటివరకు 30 వేల ఉద్యోగాలను కల్పించిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కింది అన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు పింఛన్లు అందజేసేలా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. సూర్యాపేట ప్రాంతాన్ని దత్తత తీసుకుని విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

---




# డి.ఆర్.సి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్డీవో

మిర్యాలగూడ, మే 11, ( ప్రజా జ్యోతి ): నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్లో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రం (డిఆర్సి) ఏర్పాట్లను స్థానిక ఆర్డీఓ, నియోజకవర్గం ఏఆర్ఓ జి.శ్రీనివాస్ రావు శనివారం సాయంత్రం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని 264 పోలింగ్ కేంద్రాలకు ఇవిఎం, వివి పాట్లు, ఇతర సామాగ్రిని తీసుకు వెళ్లేందుకు వచ్చే 1250 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లు, ఒపిలు, 50 మంది మైక్రో అబ్జర్వర్లు, 30 రూట్ ఆఫీసర్లు, 17 సెక్టరల్ ఆఫీసర్లు కూర్చునే విధంగా కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రాథమిక చికిత్స కేంద్రం, వైద్య ఆరోగ్య శాఖ కౌంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే పోలీస్ అధికారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో హెూం ఓటింగ్ లో 363 మంది 85 ఏళ్ళ వృద్ధులు, వికలాంగులు పాల్గొనాల్సి ఉండగా 333 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆయన అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ను2545 మందిలో 2395 మంది వినియోగించుకున్నారని తెలిపారు. రేపు సామాగ్రి పంపిణీ, కేంద్రాలకు చేర్చే విషయంపై సెక్టార్ ఆఫీసర్లకు దిశానిర్దేశం చేశామని తెలిపారు ఆయన వెంట తహసీల్దార్లు ఎన్. హరిబాబు, సురేష్, జవహర్లాల్ , శ్రీనివాస్ శర్మ, ఆర్ ఐ లు రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాం తదితరులున్నారు.

